ప్రజాశక్తి

గురువారం 18 సెప్టెంబర్ 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం శ్రద్ధ

మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశంతో మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం నగరంలోని చిలకలపూడి పాండురంగ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్థనారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు తమ కుటుంబాన్ని చక్కదిద్దుకుంటారనే సత్సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆరోగ్యమే పరిరక్షణగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు డిఎంహెచ్ వో డాక్టర్ ఏ వెంకటరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 17 నుండి వచ్చే అక్టోబర్ 2 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలుత మంత్రి వైద్య శిబిరాన్ని, మందులను పరిశీలించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేసి జిల్లాకు వచ్చిన నూతన 108 అత్యవసర వాహనాన్ని ప్రారంభించారు. కేన్సర్ పరీక్షల సంచార వాహనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసి హెచ్.ఎస్ శేషగిరిరావు, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ట్రస్ట్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ కుమార్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

దర్శనంలో సామాన్యులకే పెద్దపీట

హోం మంత్రి అనిత

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాల నేపథ్యంలో బుధవారం రాష్ట్ర హోంశాఖా వంగలపూడి అనిత ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మోడల్ గెస్ట్‌హౌస్‌లో అన్ని శాఖల అధికారులతో సీసీ కెమెరాలు, ట్రాఫిక్, క్యూ లైన్లు, విఐపి పాస్‌లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా, పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, దుర్గగుడి ఈవో శీనానాయక్, ఎడిసిపి జి.రామకృష్ణ, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసంధర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ దుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో దర్గమ్మ దర్శనానికి వచ్చే సామాన్యులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు. సామాన్యులకు పెద్దపీట వేస్తామన్నారు. ఈసారి 4,500 మందితో పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. దుర్గగుడి పరిసర ప్రాంతాలలో వెయ్యికి పైగా సిసి కెమేరాలతో పాటు ఐదు డ్రోన్లతో దసరా ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నామన్నారు. 15 లక్షల మంది సందర్శకులు వస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ దసరా ఏర్పాట్లు విస్తృతంగా చేస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని, దర్శనం విషయంలో స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు. పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ ఆపరేషన్ కమాండ్ కంట్రోల్ రూం ద్వారా నిరంతరం పర్యవేక్షించేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నగరం మొత్తం 12 వేల సిసి కెమేరాలతో పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. దర్శన సమయాలను ఇవ్వడం ద్వారా సులభంగా దర్శనం కల్పించే ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కుమ్మరిపాలెం వైపు నుండి కూడా పటిష్టమైన క్యూలైన్లను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని సదుపాయాలతో సుమారు 7వేల మంది యాత్రికులు వేచి ఉండేలాగా హోల్డింగ్ ఏరియాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒకే సమయంలో అసెంబ్లీ సమావేశాలు, విజయవాడ ఉత్సవ్, ఫ్రీ బస్సు నడుస్తున్న నేపథ్యంలో దసరా ఉత్సవాల్లో ఈ ఏడాది నాలుగు లక్షల మంది అత్యధికంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామన్నారు. గత అనుభవాల దష్ట్యా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనిత

నేడు, రేపు దసరా సాంస్కృతికోత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దసరా పండుగ సందర్భంగా ప్రత్యామ్నాయ సంస్కతిని పెంపొందించడానికి ఈనెల 18,19 తేదీల్లో దసరా సాంస్కతికోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ కన్వీనర్ కె.స్వరూపరాణి తెలిపారు. దీనిలో భాగంగా ప్రత్యేకంగా "హింసారహిత సమాజం – పర్యావరణ పరిరక్షణ" అనే థీమ్‌పై విభిన్న అంశాలకు సంబంధించి విద్యార్థులు, యువతీయువకులు, మహిళలకు పోటీలు జరుగుతాయని తెలిపారు. థీమ్‌కు అనుగుణంగా మహిళా సమస్యలు, వివక్ష, సమానత్వం, హింస, అక్రమ రవాణా, ఫోర్నోగ్రఫి, సామాజిక సమస్యలు, మాదక ద్రవ్యాలు, పర్యావరణం, మత సామరస్యం మొదలైన అంశాలతో దాదాపు 30 కళాశాలల నుండి కళారూపాలు, వందలాది మందితో 40 కోలాట దళాలు పాల్గొంటాయని తెలిపారు. 19న మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 11 రకాల ఈవెంట్లు జరుగుతాయని తెలిపారు. ఈనెల 18న ఉదయం 10.30 గంటలకు మొగల్రాజపురంలోనిసిద్ధార్థ ఆడిటోరియంలో సాంస్కృతికోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని, ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ హాజరవుతారని తెలిపారు.

నేషనల్ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో బృందం పర్యటన

ప్రజాశక్తి - గన్నవరం : కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో బుధవారం నేషనల్ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ ఆదితి అగర్వాల్ నేతృత్వంలోని కేంద్ర బృందం పర్యటించింది. తొలుత రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్వర్ణ పంచాయతీ పోర్టల్పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల్లో స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్లైన్ పద్ధతిలో పన్నుల వసూళ్ల గురించి రాష్ట్ర పంచాయతీరాజ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. పన్నులు వసూళ్ల ద్వారా గ్రామపంచాయతీకి వచ్చిన నిధులను ఏ విధంగా అభివద్ధి పనులకు, మౌలిక సదుపాయల కల్పనకు వినియోగిస్తున్నదీ వివరించారు. 2021లో తమ పాలకవర్గం అధికారంలోకి వచ్చినప్పుడు రూ.45 లక్షలు ఉన్న గ్రామపంచాయతీ వార్షిక ఆదాయాన్ని ప్రస్తుతం రూ.2 కోట్లకు పెంచినట్లు సర్పంచి చేబ్రోలు లక్ష్మీమౌనిక తెలిపారు. పెరిగిన ఆదాయంలో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు వంటి అభివద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. అనంతరం ఈ బృందం దుర్గాపురం వద్ద గ్రామపంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన కుంభకోణం కాఫీ స్టాల్‌ను పరిశీలించారు. ఈ స్టాల్ ద్వారా నెలకు రూ.70 వేలు వరకు గ్రామపంచాయతీకి అదాయం సమకూరనున్నట్లు ఇన్చార్జ్ ఈఓపీఆర్డీ రాజబాబు తెలిపారు. ఉపసర్పంచ్ జాస్తి శ్రీధర్ బాబు, ఎంపీటీసీ సభ్యులు శౌంఠి కిషోర్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ డైరెక్టర్లు చందన, హర్ష, చైతన్య, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.



కుంభకోణం కాఫీ సెంటర్ ను పరిశీలిస్తున్న అదితి అగర్వాల్, బృందం సభ్యులు

బూడిదపై హైడ్రామా

- ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత
- మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు
- మూలపాడులో అక్రమంగా డంప్ చేశారని ఆరోపణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం, విజయవాడ సిటీ : ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో బుధవారం ఉద్రిక్తత నెలకొంది. డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్‌టిటిపిఎస్)కు చెందిన బూడిదను ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులో అక్రమంగా డంప్ చేశారంటూ దాని పరిశీలనకు వెళ్లేందుకు మాజీ మంత్రి, వైసిపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి జోగి రమేష్, పలువురు వైసిపి నాయకులు ప్రయత్నించారు. ఎన్‌టిటిపిఎస్ బూడిదను అక్రమంగా మూలపాడలో డంప్ చేశారని, దానిని స్థానిక బూడిద లారీల యాజమానులకు పంపిణీ చేస్తామని జోగి రమేష్ ప్రకటించిన నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్ ఇంటి వద్ద పోలీసులను పెద్దఎత్తున మోహరించారు. జోగి ఇంటి వద్దకు భారీగా చేరుకున్న పోలీసులు మండల కేంద్రంలో 144 సెక్షన్ విధించారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు వీల్లేదంటూ హెచ్చరికలు జారీ చేశారు. పోలీసులు బారికేడ్లు పెట్టి జోగి రమేష్ మూలపాడు డంపింగ్ యార్డుకు వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే జోగి ఇంటి వద్దకు వైసిపి నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. పోలీసుల పాదాలు మొక్కి బూడిద డంప్ వద్దకు వెళ్లేందుకు అనుమతివ్వాలని, తమను అడ్డుకోవద్దని వేడుకున్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున కేవలం నలుగురు మాత్రమే ఉండాలని పోలీసులు పేర్కొన్నారు. దీంతో పోలీసులకూ, వైసిపి శ్రేణులకూ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. డంప్ యార్డు వద్దకు వెళ్లేందుకు వైసిపి శ్రేణులు సిద్ధమవడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఉద్రిక్తతల నడుమ జోగిని, కొండపల్లి మున్సిపల్ కౌన్సిల్‌లో వైసిపి ఫ్లోర్‌లీడర్ గుంజ శ్రీనివాస్, జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి, జి.కొండూరు ఎంపిపి వేములకొండ తిరుపతమ్మ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడపాటి నాగిరెడ్డి, వైసిపి నాయకులు గరికిపాటి రాంబాబు తదితర వైసిపి నేతలను అరెస్ట్ చేశారు. అనంతరం విజయవాడ భవానీపురం పోలీసుస్టేషన్‌కు తరలించారు. అక్రమ వేసిన బూడిద టెండర్ల రద్దు చేయాలని కోరితే సిఎం చంద్రబాబు (మిగతా 2లో)



మాజీ మంత్రి జోగి రమేష్‌ను అరెస్టు చేసి తీసుకెళుతున్న పోలీసులు

కలుషిత నీటితో చర్మ వ్యాధులు, దద్దుర్లు

వాంబేకాలనీలో పర్యటించిన సిపిఎం నేతలు

ప్రజాశక్తి - విజయవాడ : వాంబేకాలనీలో కలుషిత నీటితో చర్మవ్యాధులు, దద్దుర్లతో స్థానికులు అరారోగ్యానికి గురయ్యారు. ప్రభుత్వ అపార్ట్మెంట్లలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ, అధ్వాన్నంగా ఉన్న పారిశుధ్యంతో ప్రజలు రోగాల పాలవుతున్నారు. ప్రభుత్వం, నగర పాలక సంస్థ అపార్ట్మెంట్ల నిర్వహణను గాలికి వదిలేశాయి. ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు బుధవారం 60వ డివిజన్ వాంబేకాలనీలో పర్యటించారు. ఎ బ్లాక్‌లోని జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం అపార్ట్మెంట్లను సందర్శించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ అపార్ట్మెంట్ నిర్వహణను నగరపాలక సంస్థ (మిగతా 2లో)





వాంబేకాలనీవాసుల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నేతలు బాబురావు, రమణరావు; దద్దుర్లను చూపుతున్న మహిళ (పైన)

అతిసార బాధితులను ఆదుకోండి

సిపిఎం నాయకులు బాబురావు డిమాండ్

ఆర్ఆర్ పేటలో పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ : న్యూ రాజరాజేశ్వరి పేటలో అతిసార ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదు. పలువురు అతిసార బాధితులు విజయవాడ కొత్త ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, పలువురు సిపిఎం నేతలు బుధవారం రాజరాజేశ్వరిపేటలోని పలు వీధుల్లో పర్యటించారు. వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రజలు, అధికారుల వద్ద నుండి సమాచారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ అతిసార వ్యాధి ప్రబలి 10 రోజులకుపైగా అవుతున్నా ఇందుకు కారణాలను మాత్రం ఇంత వరకు నిర్ధారించి ప్రజలకు తెలియజేయడంలో ప్రభుత్వం, నగరపాలక సంస్థ విఫలమయ్యాయని విమర్శించారు. అనారోగ్యాలకు గురై వందల సంఖ్యలో ప్రజలు పనులకు వెళ్లకుండా ఇళ్లలోనే ఉంటున్నా, వీరికి కనీసం టిఫిన్లు, భోజనం వంటి ఏర్పాట్లు కూడా చేయడంలేదన్నారు. అనేక మంది ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటింటికీ వైద్య సౌకర్యాలు అందించి బాధిత కుటుంబాలకు అవసరమైన ఖర్చులను సమకూర్చాలని బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఇప్పటికైనా జరిగిన నష్టాన్ని గుర్తించి ప్రజల అవసరాల నిమిత్తం వైద్య ఖర్చులు, కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ.10 వేల చొప్పున ఇవ్వాలని, చనిపోయిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, టి.శ్రీను, పీర్ సాహెబ్, ఎం.వి.రమణ, ఎస్ కె మొహిద్దీన్ పాల్గొన్నారు.

డిపిఆర్ఒ మోహనరావుకు ప్రమోషన్

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ అభినందనలు



మోహనరావును సత్కరిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, జెసి ఇలక్కియ తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ కార్యాలయంలోని రాష్ట్ర సమాచార కేంద్రం సహాయ సంచాలకులుగా ఉద్యోగోన్నతి పొందిన జిల్లా పౌర సంబంధాల అధికారి ఎస్.వి.మోహన్‌రావుకు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అభినందనలు తెలిపారు. నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా, డిఆర్‌వో ఎం లక్ష్మీనరసింహంలు ఆయనను అభినందించి సత్కరించారు. 2008లో సహాయ పౌర సంబంధాల అధికారి (ఎపిఆర్‌వో)గా విజయవాడ రాష్ట్ర సమాచార కేంద్రంలో ఉద్యోగ భాధ్యతలు స్వీకరించిన మోహన్‌రావు విజయవాడ డివిజనల్ పిఆర్ఒగాను , ఎన్‌టిఆర్ జిల్లా డిపిఆర్ఒగాను విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా మోహనరావు స్థానంలో ఇన్చార్జి డిపిఆర్ఒగా వై.బాలకృష్ణ...కలెక్టర్ లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో డిఐపిఆర్ఒ కె.వి. రమణరావు, డివిజనల్ పిఆర్ఒ కె. రవి, ఎవిఎస్ వి.వి.ప్రసాద్, సిబ్బంది కె.గంగా భవాని, వై. గౌరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలు సాధించిన 17 మందికి సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నరుపేటలోని ఠాగూర్ గ్రంథాలయంలో పాఠకులుగా ఉండి మెగా డిఎస్‌సిలో ఉద్యోగం సాధించిన 17 మందిని బుధవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఏ కష్ణ మోహన్, కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.రవికుమార్ పాల్గొని ఉద్యోగాలు సాధించిన వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ గ్రంథాలయ అధికారి కే రమాదేవి, గ్రేడ్ 3 గ్రంథ పాలకురాలు వై.ధనలక్ష్మి, గ్రంథాలయ పాఠకులు, ఉద్యోగాలు సాధించిన వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో విశ్వకర్మ జయంతి

ప్రజాశక్తి - విజయవాడ : కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విశ్వకర్మ బుధవారం విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంప్రదాయ కళలు, కళాకారుల క్షేమం, సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కషి చేస్తున్నాయన్నారు. విశ్వకర్మ యోజన ద్వారా సాధికారిత కల్పించేందుకు కృషిచేస్తున్నాయన్నారు.

నలుగురు వాహనదారులకు జైలు

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురికి ఒక్కొక్కరికి న్యాయమూర్తి వారం రోజులపాటు జైలు శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురిని 3వ ట్రాఫిక్ పోలీసులు బుధవారం ఏడో అడిషనల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కమ్ రైల్వే కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి ఆర్.వి.ఎస్.శర్మ ఒక్కొక్కరికి వారం రోజులపాటు జైలు శిక్ష విధించారు.

వలస కార్మికుల అడ్డాలో చెత్త డంపింగ్ ఆపాలి

హోటల్ అండ్ బేకరీ వర్కర్స్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : వలస హోటల్ కార్మికుల అడ్డాలో కార్పొరేషన్ అధికారులు చెత్త డంపింగ్ కోసం ఏర్పాటు చేసిన రేకులను తక్షణమే తొలగించాలని విజయవాడ హోటల్ అండ్ బేకరీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎం.వి రమణ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా వలస హోటల్ కార్మికులకు ఉపాధి ప్రాంతంగా ఉన్న గాంధీనగర్ ఏలూరు లాకుల వద్ద కార్పొరేషన్ అధికారులు చెత్త డంపింగ్‌కు ఏర్పాట్లు చేసి వారికి నిలువు నీడ కూడా లేకుండా చేయటం దుర్మార్గమని పేర్కొన్నారు. ఏలూరు లాకుల వద్దకు చుట్టుపక్క గ్రామాలు, ఇతర జిల్లాల నుంచి వందలాది మంది రోజువారి కార్మికులు హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీల్లో పనిచేయడానికి వలస వస్తారని, వారికి అది తప్ప జీవనోపాధి లేదని పేర్కొన్నారు. వారిపై అనేక మంది కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని పేర్కొన్నారు. ఆ జీవనోపాధిని పోగొట్టేందుకు, వారిని అక్కడి నుండి వెళ్లగొట్టేందుకు విఎంసి అధికారులు, పోలీసులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గతంలో కూడా ఇటువంటి ప్రయత్నమే చేసినప్పుడు వ్యతిరేకత రావటంతో ఊరుకున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు వలస కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఉపాధి చూపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

డంపింగ్ యార్డు రహితమే లక్ష్యం

మంత్రి నారాయణ

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రంలో డంపింగ్ యార్డు రహితంగా మార్చేందుకు వినూత్న విధానాలను అనుసరిస్తున్నామని రాష్ట్ర మునిసిపల్‌శాఖా మంత్రి పి.నారాయణ పిలుపునిచ్చారు. మంత్రి పి.నారాయణ బుధవారం విజయవాడ కేపీ నగర్‌లో జరిగిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా పార్కు వద్ద రహదారులను శుభ్రంచేసే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. స్వచ్ఛతా హీ సేవా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్లక్ష్యానికి గురైన అమత్ కార్యక్రమానికి జీవం పోస్తూ త్వరలోనే పనులకు టెండర్లు పిలుస్తామని మంత్రి నారాయణ తెలిపారు. వచ్చే రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 83 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగించామన్నారు. మరో అయిదు రోజుల్లో మిగిలిన చెత్తనూ తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి బి. అనిల్ కుమార్ రెడ్డి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం, మెప్మా ఎండి తేజ్ భరత్, కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, ముమ్మనేని ప్రసాద్, విఎంసి అధికారులు పాల్గొన్నారు.



స్వచ్ఛతా హీ సేవా బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పి.నారాయణ

మొదటిపేజీ తరువాయి

కలుషిత నీటితో చర్మవ్యాధులు, దద్దుర్లు

పూర్తిగా విస్మరించిందన్నారు. పేదలు రిపేర్లు చేసుకోలేక సతమతమవుతున్నారని అన్నారు. మోటర్లు రిపేర్లు, డ్రైనేజీ పైప్ లైన్ల మార్పిడి, ట్యాంకుల శుభ్రం తదితర నిర్వహణకు వేలాది రూపాయలు పేదలే ఖర్చు పెట్టుకోవాల్సి వస్తోందన్నారు. పై అంతస్తులకు తాగునీరు అందించలేకపోవడంతో కింద నుండి మోసుకుని నాలుగు అంతస్తులు ఎక్కుతున్నారని, స్నానం చేయటానికీ, కాలకత్యాలకు ఇతర అవసరాలకు అపార్ట్మెంట్లలలో ట్యాంకుల నుండి నీరు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఈ నీటిలో డ్రైనేజీ మురుగునీరు కలవడంతో కలుషితమవుతున్నాయని అన్నారు. దీంతో చిన్నపిల్లలు మొదలు వద్ధుల వరకు దద్దుర్లు, ఎలర్జీలు, చర్మ వ్యాధులతో పేదలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుంటూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు జ్వరాల బారిన పడ్డారని, ప్రతి అపార్ట్మెంట్లోనూ అనేకమంది అనారోగ్యం పాలయ్యారని తెలిపారు. నగరపాలక సంస్థకు అనేకసార్లు ఫిర్యాదు చేసినా నిర్వహణ బాధ్యత తమది కాదని చేతులెత్తేస్తున్నారని విమర్శించారు. ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదన్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే స్పందించాలని, కలుషిత నీటిని గుర్తించాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు చేయాలని, తాగునీటికీ ఇతర అవసరాలకు స్వచ్ఛమైన నీరందించాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడి వారికి వైద్య సేవలు అందించాలని, అపార్ట్మెంట్ల నిర్వహణ బాధ్యతలను నగరపాలక సంస్థ చేపట్టాలని, ఇందుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఈ పర్యటనలో సిపిఎం నాయకులు ఎస్‌కె.పీర్ సాహెబ్, సిహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బూడిదపై హైడ్రామా

తమను దౌర్జన్యంగా అరెస్టులు చేయిస్తున్నారని జోగి ఆగ్రహం వ్యక్తం చేశారు.

బూడిద దొంగలను అరెస్ట్ చేయాలి : జోగి రమేష్

ఈ సందర్భంగా జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ బూడిద దొంగలను అరెస్టు చేయాలని, డంప్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిటిపిఎస్ నుండి ఉచితంగా ఇవ్వాల్సిన బూడిదను మైలవరం ఎంఎల్‌ఎ వసంత కృష్ణ ప్రసాద్, ఆయన బావ మరిది మూలపాడు వద్ద జాతీయ రహదారి పక్కన భారీగా డంప్ చేసి అమ్ముకుంటున్నారని విమర్శించారు. రోజుకు రూ.25 లక్షల మేర అక్రమార్జన చేస్తూ బూడిద కుంభకోణానికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బూడిద డంప్ ఎవరిదని ప్రశ్నిస్తే మంత్రి లోకేష్ పెట్టమన్నారని చెబుతున్నారని, దీనికి లోకేష్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బూడిద కుంభకోణంలో దోషులెవరో తేల్చాలని కోరారు. ఈకుంభకోణంతో సుమారు 500 మంది లారీ డ్రైవర్లు, యజమానుల కుటుంబాలను రోడ్డున పడ్డాయన్నారు. కాలుష్యంతో ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజలు పలు వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు.

జోగి రమేష్‌కు వైసిపి నేతల పరామర్శ

భవానీపురం పోలీస్‌స్టేషన్లో ఉన్న జోగి రమేష్‌ను పలువురు వైసిపి నేతలు పరామర్శించారు. మాజీ మంత్రి, వైసిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు, వైసిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, ఎంఎల్‌సి రుహిల్లా, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పలువురు వైసిపి కార్పొరేటర్లు స్టేషన్ వద్దకు వెళ్లి జోగిని పరామర్శించారు. కూటమి ప్రభుత్వంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులతో తమ పోరాటాలను అడ్డుకోలేరని స్పష్టం చేశారు.



జోగిని పరామర్శిస్తున్న వైసిపి నేతలు

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
గురువారం 18 సెప్టెంబరు 2025

వాహన మిత్ర అందని ద్రాక్షేనా...?


- నిబంధనల పేరుతో ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆటోడ్రైవర్ల ఆవేదన

ప్రజాశక్తి-చల్లపల్లి : వాహన మిత్ర పథకం కార్మికులకు అందని ద్రాక్షగా మారిందని ఆటో వర్కర్లు ఆరోపిస్తు న్నారు. గత ప్రభుత్వంలోలేని నిబంధనలను కూటమి ప్రభుత్వం విధించి వాహనం మిత్ర దారులను మోసం చేసేందని ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల తర్వాత వాహన మిత్ర పథకం ద్వారా రూ.15 వేలు ఇచ్చేందుకు సిద్ధమవుతుంది. అందుకు సంబంధించి స్థానిక ఎంపిడివో కార్యాలయాల ద్వారా ఈనెల 17వ తేదీ నుంచి అర్జీల స్వీకరణ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్ల అందరికీ వాహన మిత్ర వర్తిస్తుందా అనే అనుమానం వ్యక్తం అవుతుంది. గత ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు లేకుండా ఆటో డ్రైవర్లకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తే కూటమి ప్రభుత్వం విధించిన నిబంధనలు చూస్తే వాహన మిత్ర పథకం దారులకు అన్యాయం జరుగుతుందని ఆటో కార్మికులు విమర్శలు చేస్తున్నారు.

కృష్ణా జిల్లా వ్యాప్తంగా 25 వేలు ఆటోలు ఉండగా , గూడ్స్, ట్యాక్సీలు, మ్యాజిక్లు (నాలుగు చక్రాలవాహనాలు) 5 వేలు ఉన్నాయి. రేషన్ కార్డు, ఆధార్ కార్డు కలిగి ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఉన్నా, పెన్షనర్గా ఉన్నా వారిని అనర్హులుగా గుర్తిస్తుంది. ఇంటి విద్యుత్ వినియోగం నెలకు 300 యూనిట్ల కంటే తక్కువ ఉండాలని, దరఖాస్తు తేదీకి ముందు 12 నెలల సగటు లెక్కిస్తారని ప్రభుత్వం ఆంక్షలు పెట్టింది. మాగాణి అయితే 3 ఎకరాలు, మెట్ట అయితే 10 ఎకరాల లోపు ఉండాలని, మాగాణి, మెట్ట కలిపి 10 ఎకరాల లోపు ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో 1000 చదరపు అడుగుల కంటే ఎక్కువ నివాస, వాణిజ్య నిర్మాణం ఉండకూడదని పేర్కొంది. దీంతోపాటు ప్రతి వాహనం ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని నిబంధన ఉండటంతో గత ప్రభుత్వంలో లేని ఆంక్షలను పెట్టిన ఈ పథకాన్ని అందని ద్రాక్షగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని డ్రైవర్లు కూటమి ప్రభుత్వంపై మండిపడు తున్నారు.

గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగులు ఉపాధి పొందేందుకు ఆటో కార్మికులుగా మారి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల నుండి రుణాలు తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్నారు. ఈతరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు శ్రీశక్తి పథకం ఆటో కార్మికులకు శాపంగా మారింది. రుణాలు చేసి కొన్న ఆటోల కిస్తీలు తీర్చ లేక,కుటుంబ పోషణ గడవక ఆటోలను అమ్ముకునేందుకు కార్మికులు సిద్ధపడుతున్నారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే రూ.15 వేలకు బదులు కనీసం రూ.25 వేలు అందించాలని కోరుతున్నారు.

ఓటు చోర్‌పై నిరసన


నిరసనలో మాట్లాడుతున్న పంచకర్ల రంగారావు

ప్రజాశక్తి-కంకిపాడు : ఓటు చోర్ గద్ది చోడ్‌పై పెనమలూరు నియోజక వర్గం పరిధిలో రాహుల్ గాంధీకి మద్దతు తెలియ జేస్తూ ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా ఇండియా కూటమి మిత్రపక్ష పార్టీలైన కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు నిరసనను తాడిగడప ఆల్ఫా జంక్షన్ నుంచి పోరంకి మున్సిపల్ కార్యాలయం చేశారు. ధనేకుల మురళి నాయకత్వంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు గిడుగు రుద్రరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఓట్లు దొంగిలించి దేశంలో బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పంచకర్ల రంగారావు, సిపిఐ నాయకులు మున్నంగి నరసింహారావు, బండి ప్రేమ్ కుమార్, ఇండియా కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఐటిఐలలో నాలుగో విడత ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - గుడివాడ : ప్రస్తుత విద్యా సంవత్సరానికి (2025-2026) సంబంధించి కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐల్లో మూడవ విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన సీట్ల భర్తీకి నాలుగవ విడత కౌన్సిలింగ్‌కి ఆన్లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల కన్వీనర్/ప్రిన్సిపల్ ఓ మంజులా దేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 8, 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఐటిఐ. ఏపీ.జీవోవి.ఇన్‌లో దరఖాస్తులను ఈనెల 27వ తేదీలోగా డౌన్లోడ్ చేసుకుని పూర్తిచేసి 28వ తేదీలోగా విద్యార్హత ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ ఐటిఐ కాలేజీలలో చేరాలనుకునే వారు ఈనెల 29వ తేదీన కౌన్సెలింగ్కు హాజరుకావాలని, అలాగే ప్రైవేట్ ఐటిఐ కాలేజీల్లో చేరాలనుకునేవారు ఈనెల 30వ తేదీన కౌన్సిలింగ్కు హాజరు కావాలన్నారు. వివరాల కోసం గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలోని హెల్ప్ డెస్క్‌ని సంప్రదించాలని, అలాగే 08674-295953, 82975 74757, 9346118232 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

దేవరపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని దేవరపల్లిలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. పీహెచ్సీ వైద్య అధికారిణి మాధవి జీవన శైలిలో స్త్రీ పాత్ర ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భవతులు బాలింతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసారు. 40 మందికి బిపి,షుగర్లు, రక్త పరీక్షలు,టిబి పరీక్షలు చేసారు. జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి,సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, సిహెచ్ఓ సోనిక పాల్గొన్నారు.

త్వరలో కరకట్ట రోడ్డుకు పవన్‌కళ్యాణ్ శంకుస్థాపన

ప్రజాశక్తి- నాగాయలంక : త్వరలో ఎదురుమొండి దీవుల్లో కరకట్ట రోడ్డు శంకుస్థాపనకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రానున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో మండలి బుద్ధప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం నాగాయలంక మండలం ఏటి మొగలో పర్యటించారు. స్థలి ఎంపిక కోసం ఏటిమొగలో జడ్పీ హైస్కూల్ గ్రౌండ్, దివి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణ పరిశీలించారు. ఆర్డీఓ స్వాతి, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఏర్పాట్లు పరిశీలిస్తున్న బుద్ధప్రసాద్, కలెక్టర్ తదితరులు

వాహన మిత్ర రూ.25 వేలు ఇవ్వాలని ఆందోళన

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వం వాహన మిత్ర పథకం కింద ప్రకటించిన 15,000 రూపాయలు పెంచి లైసెన్స్ ఉన్న ప్రతి ఒక కార్మికుడికి 25,000 రూపాయలుగా ఇవ్వాలని ఏపీ ఆటో వర్కర్స్, మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలినాయుడు డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గన్నవరం నియోజకవర్గ ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం గన్నవరంలో ఆటో కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన జరిపారు. బస్టాండు నుంచి ప్రారంభమైన ఆటో కార్మికుల ప్రదర్శన జాతీయ రహదారి మీదుగా, వీనస్ సెంటర్, ఆగిరిపల్లి రోడ్డు మీదుగా రెవెన్యూ కార్యాలయం వరకు సాగింది. పోలి నాయుడు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు సబ్సిడీతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌ను సరఫరా చేయాలన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు నాని, బన్ను, వెంకీ, సిఐటియు నాయకులు కే.వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.


ప్రదర్శన చేస్తున్న ఆటో కార్మికులు

పలు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వర్షం వచ్చినప్పుడు నగరంలో నీరు నిలవకుండా మురుగునీటి వ్యవస్థను బాగుచేసేందుకు 130 కోట్ల రూపాయల వ్యయంతో ప్రణాళికను సిద్ధం చేశామని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం నగరం లోని పలు ప్రాంతాల్లో 67.57 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన మురికి కాలువలు, సీసీ రహదా రుల నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో జిల్లా జైలులో చాలా కాలంగా మురికినీటి సమస్య ఉందన్నారు. దీనివల్ల నీరు అంతా నిలిచిపోయి ఉండటంతో వర్షం వచ్చినప్పుడు మునిగిపోతూ చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం దష్టిలో ఉంచుకొని మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ నిరంతటిని తీసుకొని పోయి ప్రధాన కాలువలోకి కలిపే విధంగా కాలువల నిర్మాణం జరుగుతో ందన్నారు. మంత్రి వెంట జైళ్ల డిఐజి డాక్టర్ వరప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, సబ్ జైల్ సూపరింటెండెంట్ రమేష్, కార్పొరేటర్ అనిత, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ప్రధాన రహదారిగా ఉన్న స్టేట్ బ్యాంకు రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో దాతల సహకారంతో ఆ రహదారికి మరమ్మతులు చేపట్టారు. అవనిగడ్డ-నాగాయలంక ప్రధాన రహదారి నుండి స్టేట్ బ్యాంకు మీదుగా ఎల్ఐసి తోపాటు అశ్వరావు పాలెం వరకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా దెబ్బతినడంతో ఆ ప్రాంతంలో ఉన్న ఎస్ వి ఎల్ కళాశాల కు వెళ్లే విద్యార్థుల తో పాటు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు కూడా తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీనితో విద్యాసంస్థల అధినేతలు ఎస్వి ఎల్ కరస్పాండెంట్ దుట్ట ఉమామహేశ్వరరావు, నవజీవన్ స్కూల్ ప్రిన్సిపాల్ కొండవీటి ఈశ్వరరావు ఆ రహదారిలో గుంతలు పూడ్చే కార్యక్రమం బుధవారం చేపట్టారు.

చల్లపల్లి మండల పరిషత్ సమావేశంలో వాగ్వాదం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల పరిషత్ సమావేశం వాడివేడిగా సాగింది. ఎంపీపీ కోట విజయరాధిక అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కార్యా లయం సమావేశపు హాలులో బుధవారం మధ్యాహ్నం జరిగింది. మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, పాగోలు ఎంపీటీసీ సభ్యులు మేక బంగారు బాబు, మాజేరు ఎంపీటీసీ సభ్యులు తమ్ము లక్ష్మీ సమస్యలు లేవనెత్తారు. మండల పరిషత్ నిధులతో పాగోలులో డ్రైనేజీ పనులకు వర్క్ కమిటీ తీర్మానం ఇచ్చినవర్క్ ఆర్డర్స్ ఎందుకు ఇవ్వలేదని ఎంపీటీసీ సభ్యులు మేక బంగారుబాబు ప్రశ్నించారు. మంగళాపురంలో జరిగిన జలజీవన్ మిషన్ పనులలో లోపాలున్నాయని, పైపులలో లీకులు వస్తున్నాయని సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టర్ పనులు సరిగా చేయలేదని అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జల జీవన్ పనులపై కమిటీ వేసి విచారణ చేపట్టాలన్నారు. వద్దులకు ఇంటింటికి వెళ్లి రేషన్ ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మాజేరు పల్లె పాలెం అంగన్వాడీ కేంద్రం అసంపూర్తిగా మిగిలి ఉందని అద్దె ఇంట్లో కేంద్రం నడుస్తుందని, అంగన్వాడి కి వచ్చే పిల్లలు శాతం తగ్గిందని మాజేరు ఎంపీటీసీ ఎంపిటిసి తమ్ము లక్ష్మి సిపిడిఓ కు ఫిర్యాదు చేసింది.



పెరియర్ రామస్వామికి నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : సామాజిక ఉద్యమకారులు పెరియర్ రామస్వామి నాయకర్ జయంతిని అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామస్వామి జీవిత మంతా సామాజిక అణిచివేత అసమానతలకు లింగ వివక్ష మత మూఢాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు ఘంటసాల రాజమో హన్రావు, మండలి రామ్మోహన్రావు, పర్చూ రీ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

సచివాలయ ఉద్యోగుల సస్పెన్షన్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం తాళ్లపాలెం పంచాయతీలో మాజీ సీఎం జగన్ ఫోటోతో ఉన్న కుల, ఆదాయ సర్టిఫికెట్లు జారీ చేసిన ఉద్యోగు లపై సస్పెన్షన్ చేశారు. విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ పెద్దింట్లమ్మ, పంచాయతీ కార్యదర్శి రవి శంకర్ లను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

వెంకటేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం, చిట్టూర్పు గ్రామానికి చెందిన యార్లగడ్డ వెంకటేశ్వరరావు ఇటీవల గుండెపోటు కారణంగా మరణించారు. బుధవారం ఉదయం చిట్టూర్పు గ్రామంలోని వెంకటేశ్వరరావు నివాసం వద్ద వారి చిత్ర పటానికి అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘంటసాల మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమూరి వెంకట్రావు, గ్రామ సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, వైసిపి మండల యూత్ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైసీపీ మండల బూత్ కన్వీనర్ ఆకురాతి భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కోళ్లు, పాడి పరిశ్రమలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : రైతులు వ్యవసాయంలోనే కాకుండా అనుబంధ రంగాలైన పాడి, కోళ్ల పరిశ్రమలపై దృష్టి సాధించాలని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ సుధ రాణి అన్నారు. ఘంటసాల విజ్ఞాన కేంద్రం వారిచే మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ సచివాలయం-2లో డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ బి. నవీన్ రైతులకు సమగ్ర వ్యవసాయ ప్రాముఖ్యతపై శిక్షణ నిర్వహించారు. సమీకత వ్యవసాయ విధానాల ప్రాముఖ్యత అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించి రైతులతో చర్చించారు. రైతులలో ఉన్న సందేహాలను నివత్తి చేశారు. మత్స్య విభాగ శాస్త్రవేత్తజె. యశ్వంత్ కుమార్, వీఏఏలు యువశ్రీ, నిహారిక రైతులు పాల్గొన్నారు

గవర్నర్, మంత్రికి దసరా ఉత్సవాల ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి దసరా ఉత్సవాల ఆహ్వానాన్ని దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, దుర్గగుడి ఈవో వి.కె.శీనానాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఇంద్రాకీలాద్రిపై ప్రస్తుతం కొనసాగుతున్న ఏర్పాట్ల పురోగతిని వివరించారు. 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలకు సంబంధించి యాత్రికుల వసతులు, భద్రత, రవాణా వంటి విషయాలపై జరుగుతున్న పనులను తెలిపారు.



ముప్పాళ్లలో జాతీయ మీడియా సంస్థల పర్యటన

ప్రజాశక్తి-చందర్లపాడు: మండలంలోని ముప్పాళ్ల గ్రామాన్ని జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులు బుధవారం సందర్శించారు. గ్రామానికి దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత పురస్కారం 2022-2023 సంవత్సరానికి వచ్చింది. అవార్డు రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయం వ్యవస్థ, సిబ్బంది విధులు, బాధ్యతల గురించి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న కొందరు రైతులు,పెన్షన్ దారులు, డ్వాక్రా సంఘాలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఐబి మీడియా ప్రతినిధులు, జిల్లా పంచాయతీ అధికారి లావణ్య కుమారి, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కె.వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం ఎంపిడిఒగా శకుంతల

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం నూతన ఎంపీడీవోగా డి.శకుంతల బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన సునీత శర్మ డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డిఎల్‌డిఏ) గా గుడివాడ బదిలీ అయ్యారు. సునీత శర్మ మంగళవారం రిలీవ్ అయ్యారు. గన్నవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేసిన శకుంతత ఉద్యోగోన్నతి పొంది బదిలీపై ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు.



నేడు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఔషధ తయారీలో అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన డివీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్‌లో వివిధ ఉద్యోగ అవకాశాల కోసం వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు ఈ నెల 18వ తేదీ ఉదయం 9 నుండి 12 గంటల వరకు పట్టణంలోని జేఆర్సి విశ్వభారతి డిగ్రీ కాలేజీలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అర్హత, అవకాశం ఉన్న నిరుద్యోగ యువత తగు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9848383398 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

ఉదయభానును కలిసిన శివ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పెనుగంచిప్రోలు జనసేన పార్టీ అధ్యక్షులు తునికుపాటి శివ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభానును ఆయన స్వగృహంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఉదయభాను శివను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంఎల్‌ఎకు నిర్మాణ కార్మికుల వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులు బుధవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను కలిసి వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా వినతిపత్రం కోరారు. గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న పెళ్లికానుక, కాన్పు, డెత్ క్లైమ్‌లు లభించకపోవడంతో సుమారు వెయ్యి మంది కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నేలకంఠం శివప్రసాద్, కమిటీ సభ్యులు పోతుపాక వెంకటేశ్వర్లు, వేముల శ్రీను, కర్ల జోజి, చిట్యాల మల్లయ్య, వావిళ్ల యాదగిరి, వీర్ల శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పరిశ్రమల స్థాపనకు అడుగులు

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాలు ఇటు అమరావతి రాజధానితో పాటు హైదరాబాదుకు కూడా దగ్గరగానే ఉంటాయి. ఈ రెండు ప్రధాన ప్రాంతాల నుండి జాతీయ రహదారులు అనుసంధానంగా ఉన్నాయి. దీంతో నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో 300 కోట్ల వ్యయంతో క్రక్స్ బయో ఇథనాల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసింది. మే నుంచి ఉత్పాదకతను ప్రారంభించింది. 200 కేఎల్‌టి సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ నుంచి ధాన్యపు గింజల ద్వారా ఆల్కహాల్ స్పిరిట్ వంటివి తయారు చేస్తారు. బయో విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నారు. ఈ కంపెనీ టర్నోవర్ 400 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. మరో 44 ఇండస్ట్రియల్ యూనిట్లు కూడా నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో ఏర్పాటుకు సిద్ధమవుతున్నాయి. ఇవన్నీ వివిధ దశలో ఉన్నాయి. వీటిలో ప్రధానంగా పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామంలో పారామౌంట్ బిల్డింగ్ సొల్యూషన్స్, కంచికచర్ల మండలంలో కీసర వద్ద ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎ కొండూరు మండలం వల్లంపట్లలో శ్రీకరి బయోపిన్స్, జగ్గయ్యపేట మండలం గౌరవరంలో డాక్టర్ వర్మాస్ ల్యాబ్స్ అనుమంచిపల్లిలో ఉదయ్ ఇండస్ట్రీస్ స్పోర్ట్స్ పోలీ ప్లాస్ట్, జయంతిపురంలో ఫార్మాసిటికల్స్, గౌరవరంలో వైజయంతి ల్యాబ్స్, తిరుమలగిరిలో అటార్నీస్ ఫార్మా, బిఎస్‌ఎన్‌ఎల్ లాబరేటరీ, ఇబ్రహీంపట్నంలో కొండపల్లి వద్ద చెరీన్నిపాటి ప్లాస్టిక్స్ రెడ్డిగూడెం మండలంలో నిసర్గ బయో సిఎన్జి వంటివి తుది దశలో ఉన్నాయి. ఫ్యాబ్రికేషన్స్, పుట్టగొడుగులు బయోగ్యాస్ బల్క్ డ్రగ్స్, ఫార్మా పేపర్ ఇంజక్షన్ మౌల్డింగ్స్ ప్లాస్టిక్ రీపాసింగ్ కూడా ఏర్పాటవుతున్నాయి.



పెద్దవరంలోని క్రక్స్ బయోటెక్ ఇథనాల్ ఫ్యాక్టరీ

త్వరలో అందుబాటులో రానున్న పరిశ్రమలు

కంచికచర్ల మండలం పరిటాలలో రిలయన్స్ బయో ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు కానుంది. యూనిట్ పనులు తుదిదశకు చేరుకున్నాయి. నవంబర్ నుంచి ఉత్పత్తి ప్రారంభం కానుంది. ఈ ప్లాంట్ ద్వారా 21 టీపీడీ కంప్రెస్ట్ గ్యాస్ ఉత్పత్తి అవుతుంది. 30 కోట్ల వ్యయంతో దీన్ని ఏర్పాటు చేశారు. ఉత్పాదకత ప్రారంభం అయితే 45 కోట్ల టర్నోవరు సాధిస్తుందని అంచనా. విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామంలో రక్షణ రంగంలో ఉపయోగించే సిగ్నల్ యాంటినాల తయారీ కంపెనీ అవెంటల్ లిమిటెడ్ 51 కోట్ల వ్యయంతో ప్లాంట్ ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి అందుబాటులోకి రానుంది. జగ్గయ్యపేట మండలం వేదాద్రి వద్ద కామ్యా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 30 కోట్ల వ్యయంతో ప్లాంట్ ఏర్పాటు చేస్తుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుండి అందుబాటులోకి రానుంది.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ప్రతి చిన్న అవకాశాన్ని ఉపయోగించుకుని మొక్కలు నాటాలని, ప్రకృతిని కాపాడుకుంటూ పర్యావరణ పరిరక్షణను పౌరులందరూ ప్రాథమిక బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ అటవీశాఖ సలహాదారు కె.అంకారావు అన్నారు. కెబిఎన్ కళాశాల రసాయనశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం నిర్వహించారు. అంకారావు మాట్లాడుతూ కాలుష్య కారకాలైన రసాయనాలు, ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. జల, వాయు, భూ వనరులను కాపాడుకుంటూ రాబోయే తరాలకు ఆరోగ్య వంతమైన ప్రకతిని వారసత్వ సంపదగా అందించాలన్నారు. 'ఒకే భూమి-ఒకే జీవితం' నిర్వాహకులు ఇ.లీలాకుమారి మాట్లాడుతూ సీడ్ బాల్స్ తయారీ, వాటి ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంఓల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హైస్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఒ.శైలజ, అధ్యాపకులు డాక్టర్ కె.కిరణ్‌కుమార్, కెపిటి విజయభాస్కర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.



జాతీయ పోటీలకు జడ్‌పి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం విజయవాడ లయోలా కాలేజీలో జరిగిన ఘట్కా ఆటలో మూడు గోల్డ్ మెడల్, ఒకటి బ్రౌన్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్ తెలిపారు. ఎ.అరవింద్, ఎస్‌కె క్రిష్మా, ఎమ్.గణేష్ గోల్డ్ మెడల్ సాధించగా, కె.క్రాంతి కుమార్ బ్రాంజ్ మెడల్ సాధించారు. అక్టోబర్ 10 నుండి14 వరకు ఛత్తీస్‌ఘడ్‌లో జరిగే ఘట్కా జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, పీడీరాజశేఖర్‌కు అభినందనలు తెలిపారు.

'ప్రతిజ్ఞ' రచయితకు గుర్తింపునివ్వాలి

ప్రజాశక్తి-తిరువూరు: ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావుకు తగిన గుర్తింపు నివ్వటానికి తెలుగు అకాడమీ కృషి చేయాలని తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి రేపాక రఘునందన్ అకాడమీ అధ్యక్షుడు రాయపాటి డేవిడ్ విల్సన్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం మంగళగిరిలోని అకాడమీ కార్యాలయంలో ఆయన్ని కలిసి తెలుగు, హిందీ భాషలలో తాను రచించిన పైడిమర్రి జీవిత చరిత్ర పుస్తకాలను, పోస్టల్ కవరును అందజేశారు. అకాడమీ తరపున పైడిమర్రి చరిత్రను మోనోగ్రామ్‌గా వెలువరించడానికి కృషి చేస్తానని విల్సన్ మాట ఇచ్చినట్లు రఘునందన్ తెలిపారు. అకాడమీ అధ్యక్షునిగా ఎన్నికైన విల్సన్ ను ఆయనతో పాటు తిరసం అధ్యక్షురాలు ఉయ్యూరు అనసూయ, కార్యదర్శి వజ్రాల ఇందిర ఘనంగా సన్మానించారు.



పాఠశాల భవనం ప్రారంభం

ప్రజాశక్తి-తిరువూరు: నాడు-నేడు పథకం కింద గానుగపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు బుధవారం ఎంపీపీ గద్దల భారతితో కలిసి ప్రారంభించారు. గ్రామానికి చెందిన వేమిరెడ్డి నర్సిరెడ్డి కుటుంబ సభ్యులు వితరణ చేసిన 50 సెంట్ల భూమిలో గత ప్రభుత్వం మంజూరు చేసిన నాడు-నేడు పథకం నిధులు రూ.16.20 లక్షలతో నూతన పాఠశాల భవనానికి శ్రీకారం చుట్టారు. మొన్నటి వరకు పాఠశాలలో పని చేసిన ఆంగ్ల భాష ఉపాధ్యాయులు ఎం.రాంప్రదీప్ నిర్మాణ బాధ్యతలు తీసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిధులు సరిపడక పోవడంతో రాంప్రదీప్ తోటి ఉపాధ్యాయులతో కలిసి రూ.మూడు లక్షలు విరాళాలు సేకరించి పనులను పూర్తి చేయించారు.

పారిశుధ్య కార్మికుడు మృతి

ప్రజాశక్తి-వత్సవాయి

పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు పంద్రకోల కొండలు గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతదేహాన్ని రాష్ట్ర మాజీ నెడ్ క్యాప్ కార్పొరేషన్ చైర్మన్, పెనుగంచిప్రోలు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్, పెనుగంచిప్రోలు పంచాయతీ కార్యదర్శి గొర్రెపాటి శ్యాంకుమార్ సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

పెట్ల పార్వతి మెమోరియల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం


నగదు బహుమతి అందుకుంటున్న విద్యార్థినులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో పెట్ల పార్వతి మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు అన్నారు. కొండపల్లిలోని క్రాంతి హైస్కూల్లో పెట్ల పార్వతి 18వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు పెట్ల పార్వతీ మెమోరియల్ ట్రస్ట్ గౌరవాధ్యక్షులు దేవినేని జోనికుమారి అధ్యక్షత వహించారు. చిట్టిబాబు మాట్లాడుతూ ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. సమాచార విస్ఫోటనం అసత్య ప్రచారాలు విద్యార్థులపై ప్రభావం పరిష్కార మార్గాలు అనే అంశంపై జరిగిన సెమినార్ లో డాక్టర్ మామిడి సీతారామారావు మాట్లాడుతూ మానవాళి ఎన్నడూ చూడని అభివృద్ధిని చూస్తుందన్నారు. సాంకేతికంగా విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు ట్రస్టు కార్యక్రమాలను వివరించారు. పెట్ల పార్వతి 18వ వర్ధంతి సందర్భంగా కొండపల్లిలోని వివిధ పాఠశాలలు కళాశాలలో ఉత్తమ ప్రతిభ చూపిన పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించారు. ఆంధ్రప్రదేశ్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల శ్రామిక నగర్ విద్యార్థులకు ఐదుగురికి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐదుగురికి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కొండపల్లి విద్యార్థులు ఐదుగురికి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కొండపల్లి ప్లస్ టు విద్యార్థులు ఇద్దరికీ పారితోషికం అందజేశారు. బాపట్ల రామస్వామి ఫౌండేషన్ గోపాలం భ్రమరాంబ, జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీకి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర గ్రంథాలయాలకు, జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ గ్రంథాలయం కొండపల్లికి, ప్రజా సంఘాల గ్రంథాలయాలకు పారితోషకం అందజేశారు.

విమానాశ్రయంలో ప్రయాణీకుల సేవా దినోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో యాత్రి సేవా దివస్ (ప్రయాణీకుల సేవ దినోత్సవం)ను బుధవారం ఘనంగా నిర్వహిం చారు. వివిధ ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులకు స్వాగతం పలికారు. త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనరెడ్డి, డిప్యూటీ సీఎం కె.పవన్ కళ్యాణ్, కేంద్ర కమ్యూనికేషన్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ల మొక్కలు నాటి నీళ్ళు పోశారు. మాజీ ఉపరాష్ట్రపతి మ ప్పవరపు వెంకయ్య నాయుడు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. విమానా శ్రయానికి రాకపోకలు సాగించే ప్రయాణీకులందరికీ స్వాగతం, ప్రాథమిక - ఆరోగ్య పరీక్షలు, రక్తదాన కార్యక్రమం, క్యాబ్, టాక్సీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. విమానా శ్రయం గురించి పాఠశాల పిల్లలకు వివరించారు. విమానయాన రంగంలో కెరీర్ అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విమాన ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణం అందించటమే లక్ష్యమని పలువురు పేర్కొన్నారు. ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ ఎం. లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్‌కు డస్ట్‌బిన్‌లు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో 40 డస్ట్ బిన్ లను, రెండు ట్రాలీ లను గన్నవరం రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కి బుధవారం అందజేశారు .ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ మడుపల్లి బాలకష్ణమూర్తి, కన్వీనర్ కర్రా వరప్రసాద్, అధ్యక్షుడు వీసం ప్రసాదరావు, కార్యదర్శి వివి కష్ణ మోహన్, కోశాధికారి పొట్లూరు రామకృష్ణారావు, గౌరవ డైరెక్టర్లు గన్నే వెంకటరావు ముక్కామల సుబ్బారావు సంయుక్త కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు, మానవత సభ్యులు మాగంటి శ్రీనివాస రావు హాజరయ్యారు. అదేవిధంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఉంగుటూరు గ్రామానికి చెందిన డోలా సన్యాసినాయుడుకు మూడు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

స్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు : దేశవ్యాప్తంగా జరుగుతున్న స్మార్ట్ ఇండియా హ్యాక్ థాన్ పోటీలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నట్లు ఏఐ విభాగాధిపతి డాక్టర్ కె.పి.ఎన్.వి సత్యశ్రీ, సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ ఎస్ ఎం రాయ్‌చౌదరి అన్నారు. మండలంలోని పొట్టిపాడు ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాక్ థాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య శ్రీ, రాయ్ చౌదరి లు మాట్లాడుతూ స్మార్ట్ ఇండియా హ్యాక్ థాన్ అనేది విద్యార్థులలో సజనాత్మక కథను పెంపొందించి జాతీయ స్థాయి పోటీల్లో పోటీ పడే నైపుణ్యాన్ని అందించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుంకర రాంబ్ర హ్మం, ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె ఎస్ వి ప్రసాద్, డాక్టర్ శాంతిరాణి జి సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి : మంత్రి



కార్మికులకు కిట్లు అందిస్తున్న మంత్రి రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : పారిశుధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తూ ప్రజలందరి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని, వారి సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ప్రశంసించారు. బుధవారం మధ్యాహ్నం నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో 6 లక్షల రూపాయల విలువచేసే కొబ్బరి నూనె, డిటర్జెంట్ సబ్బులు, చెప్పులు అప్రాన్ లు కలిగిన సంచులను పారిశుధ్య కార్మికులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గతంలో కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చేందుకు చేసే పోరాటంలో తాము కూడా భాగస్వాములయ్యామన్నారు. అందుకే వారి పట్ల ఎంతో శ్రద్ధతో వేతనాలను సకాలంలో చెల్లిస్తున్నామన్నారు. ఏమైనా కార్మికుల సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

20న పెడనలో జాబ్ మేళా

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 20 శనివారం పెడనలోని బి.ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, తెలిపారు. ఈ జాబ్ మేళాలో, జోయాలుక్కాస్ జ్యూవెలరీ, జెసి గ్రాఫిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసి, పేటిఎమ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ర్యాపిడో, కేన్స్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్. పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఫార్మసి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 88977 72488, 99664 89796 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : గత ఆరు సంవత్సరాలుగా సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ కృష్ణాజిల్లా కన్వీనర్ జి గోపిచంద్ ఆధ్వర్యంలో మైన్స్ జియోలాజి, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం వినతిపత్రం అందజేశారు. ఆర్థిక ప్రయోజనాలు అయిన రెండు నోషనల్ ఇంక్రిమెంట్ లు, బకాయిలు, జూనియర్ అసిస్టెంట్ పేస్కెల్ వర్తింపు, వాలంటీర్ విధుల నుంచి మినహాయింపు, ప్రమోషన్ ఛానల్ కల్పన వంటి ప్రధాన సమస్యలు పరిష్కరించడానికి కషి చేయాలని జేఏసీ తరపున కోరారు. జేఏసీ నాయకులు జితేంద్ర, ప్రేమ్, సాయితేజ, రాజా, గోపాలకృష్ణ, చైతన్య పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు



బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్న మహిళలు

సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న ఆర్‌టిసి ఎమ్‌డి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలోని శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు , సూపర్డెంట్ బొప్పన సత్యనారాయణ , ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తిరుమలరావు ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడులు చెల్లించుకున్న అనంతరం, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి సంబంధించిన విశిష్ట అర్చనలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతలను ప్రశంసించారు. అవనిగడ్డ ఆర్టీసీ డిఎం కొక్కిలిగడ్డ హనుమంతరావు, చల్లపల్లి సిఐ ఈశ్వరరావు, మోపిదేవి ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే మోపిదేవి నుండి రావివారిపాలెం బోడగుంట వెంకటాపురం మీదుగా చల్లపల్లికు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని రావివారిపాలెం మహిళలు ద్వారకా తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. సంబంధిత సమస్యపై ద్వారకా తిరుమలరావు సానుకూలంగా స్పందించారు.

కొండలమ్మ దేవస్థానం ధర్మకర్తల కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : దేవాలయాల కమిటీ సభ్యులుగా నియమితులైన వారు పాలకులుగా కాక దైవ చింతనతో, సేవకులుగా దేవాలయాల అభివద్ధికి కషి చేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఆధ్యాత్మిక చింతనాలు కలిగిన వారికే నియోజకవర్గంలోని దేవాలయాల్లో కమిటీ సభ్యులుగా నియమించినట్లు ఆయన చెప్పారు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మండలం వేమవరం గ్రామంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం నూతన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంగలూరూ గ్రామం నుండి దేవస్థానం వరకు కమిటీ చైర్మన్ ఈడే మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ద్విచక్ర వాహన ర్యాలీలో ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేవస్థాన ప్రాంగణంలో ధర్మకర్తల కమిటీ చైర్మన్ ఈడే మోహన్, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాము సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టగ వారికి వేద పండితులు వేద ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం దేవస్థానంలో జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ఉత్సవ ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు ఆవిష్కరించారు. అనం తరం ధర్మకర్తల కమిటీ చైర్మన్ ఈడే మోహన్ కమిటీ సభ్యులు రాజ్యలక్ష్మి, వాణి, ముంగం ఆంజనేయులు, కల్లేపల్లి సుగుణ శేఖర్, వీర నాగేంద్రరావు, వడ్లమూడి రవీంద్రబాబు, పెద్దిబోయిన శ్యామలాదేవి, లక్ష్మీ పావనిలను కూటమి నాయకులు, భక్తులు, మండల ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ డబ్ల్యూ ఎస్ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ పుల్లయ్య, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు యలవర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న సభ్యులు



చదరంగం పోటీల్లో కెకెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల జరిగిన చదరంగం పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు పలువురు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుతులను సాధించినట్లు డా॥కె.కె.ఆర్ గౌతమ్ ప్రిన్సిపల్స్ సత్యారామ్, జ్యోతి, ప్రశాంతి,లక్ష్మీప్రసాద్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 20 విభాగలలో జరిగిన పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించినట్లు తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కోచ్ స్వర్ణలత, విద్యార్థులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు : ఎంపిపి



మాట్లాడుతున్న ఎంపిపి

ప్రజాశక్తి-కోడూరు : గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ, పంచాయతీ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో సుధా ప్రవీణ్ మాట్లాడుతూ గత మూడు నెలల్లో కోడూరు మండలంలో చేపట్టిన అభివద్ధి కార్యక్రమాల గురించి సమావేశం దష్టికి తీసుకువచ్చారు. పలు శాఖలు చెందిన అధికారులు వారి శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాల గురించి సమావేశం దష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, వైస్ ఎంపీపీ ముక్కు వెంకటేశ్వరరావు , ఎంపీటీసీలు బడే హేమగంగాధర్ రావు, లంకే భాస్కరరావు, పరిశే అనసూయ, సర్పంచులు కనగాల వెంకటేశ్వరరావు, యర్రం శెట్టి శ్రీదుర్గా, ఇరిగేషన్ ఏ ఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మణస్వామి

9వ రోజుకు రిలే దీక్షలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడి ఎలుకపాడు అసైన్మెంట్ భూమిని ఆన్లైన్ చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవీ లక్ష్మణస్వామి అన్నారు. మండలంలోని ఎలుకపాడు అసైన్మెంట్ భూ బాధితులు తమ భూమిని ఆన్లైన్ చేయాలని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 9 వ రోజుకు చేరింది. వారి దీక్షలో పాల్గొని సంఘీభావం తెలియజేసిన లక్ష్మణస్వామి మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాల క్రితం అసైన్మెంట్ తీర్మానం చేసి గ్రామంలో ఉన్న 120 మంది 12 ఎకరాల భూమిని దళితులకు, బిసీలకు ఆనాటి ప్రభుత్వం ఇచ్చిందని నాటి నుండి ఆ భూమిని సాగుచేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. అలాంటి భూమిలో కొంతమంది కి ఆన్లైన్ చేసి మరి కొంతమందికి నేటికీ ఆన్లైన్ చేయకపోవడం వారిని విభజించడం లాంటి దుర్మార్గపు చర్యలను విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి మహమ్మద్ గాలీబ్ (సలీమ్), వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అజ్మీరా వెంకటేశ్వరరావు బాధితులు పాల్గొన్నారు.

బాబోయ్ కోతులు.. తప్పని వెతలు




ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలో పలు గ్రామాల్లో కోతుల సంచారం రోజురోజుకు పెరిగిపోతుంది. ఇళ్లల్లోకి చొరబడి ఏది దొరికితే అది ఎత్తుకెళ్లి నానా హంగామా విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఏది కనిపించినా ధ్వంసం చేస్తున్నాయి. అడ్డు వెళ్లితే మీద ఎగబడి కరుస్తూ తీవ్రంగా గాయపరుస్తున్న సంఘటనలు నెలకొన్నాయి. దీంతో స్థానికులు రోడ్లు, వీధుల వెంబడి నడవాలంటనే జంకుతున్నారు. పదుల సంఖ్యలో ఉన్న కోతులు ప్రస్తుతం వందల సంఖ్యకు చేరుకున్నాయి. గుంపులుగా సంచరిస్తూ రోడ్లపై వెళ్లే వారిపై దాడి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులను సైతం వెంటబడి దాడి చేస్తున్నారు. నెలలో పది మందికిపైగా కోతుల దాడిలో గాయపడుతున్నారు. మండలంలో చిట్యాల, సింగవరం, కన్నెవీడు, ఇందుకుపల్లి, పోలంపల్లి, వత్సవాయి, నక్కపేట, గోపినేనిపాలెం గ్రామాల్లో కోతులు ఎక్కువగా ఉన్నాయి. ఇటీవల కాలంలో వత్సవాయి, చిట్యాల, సింగవరం గ్రామాల్లో గడిచిన రెండు నెలకు పది మందికిపైగా గాయపడ్డారు. కోతుల బెడద అధికం ఉండడంతో మంగోల్లు, చిట్యాల గ్రామాల్లో అధికారులు కోతికి రూ.250 ఇచ్చి సుమారు 500 దాకా కోతులను పట్టించారు. నెల రోజులకే వాటి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. దీంతో చేసేదేమీ లేక అధికారులు చేతులెత్తేశారు. కోతులను నిర్మూలించాలని, కోతుల నుంచి రక్షణ కల్పించాలని పంచాయతీ సమావేశాల్లో తీర్మాణం చేసినా ప్రయోజనం శూన్యం. కోతులు దాడికి విద్యార్థులు స్కూలుకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఎప్పుడు మీద పడి కరుస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. గోడలు, చెట్లపై గుంపులుగా ఉండి రాత్రి సమయాల్లో ట్యూషన్ నుంచి వచ్చే విద్యార్థుల బ్యాగుల మీద దాడి చేయడంతో కింద పడిపోయి స్వల్ప గాయాలపాలవుతున్నారు. కోతుల గుంపు ఒక్కసారిగా రోడ్ల మీదకు రావడంతో పిల్లలు, పెద్దలు, వృద్ధులకు సైతం ఇబ్బందులు తప్పడంలేదు. గ్రామాల్లో సాధారణ ప్రజలు సైతం కిరాణా షాపులకు వెళ్లాలన్నా కూడా భయపడుతున్నారు. అంతేకాకుండా పంటలను సైతం విధ్వంసం చేస్తుండడంతో రైతులు నష్టపోతున్నారు. కోతుల దాడికి మొక్కజొన్న పంటను కాపాడుకోవడం రైతులకు సవాలుగా మారింది. పత్తి చెట్లకు ఉన్న కాయలను కొరికి వేయడంతో దేనికి పనికిరాకుండా పోతున్నాయి. పంటలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్న రైతులపై దాడి చేస్తున్నాయి. కోతుల దాడుల నుంచి పంటలను, ప్రజలను కాపాడాలని స్థానిక ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి అనిత

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత , నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం దసరా ఉత్సవాల ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో పరిశీలన సందర్భంగా ఇంద్రకీలాద్రికు వచ్చిన మంత్రికి నగర పోలీస్ కమిషనర్, ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అమ్మవారి ఫొటో, ప్రసాదం అందజేశారు.

'మలబార్' ఆరోగ్య సేవలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మలబార్ గ్రూప్ తన సామాజిక కార్యక్రమంలో భాగంగా వన్ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియాతో నర్చరింగ్ బిగినింగ గ్రూపు ప్రాజెక్ట్ లో భాగంగా, ఆరోగ్య సేవలు



అందించనున్నట్లు మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా మలబార్ షోరూం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. సామాజిక బాధ్యత పట్ల తన నిరంతర నిబద్ధతలో భాగంగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియా సహకారంతో, 'నర్చరింగ్ బిగినింగ్స్' అనే కొత్త సిఎస్ఆర్ చొరవను ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా పట్టణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాల తల్లులు, పిల్లలకు పోషకాహారం అందించడంతో పాటు, వారి శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి, ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. పిల్లల మానసిక, మేధో వికాసానికి మద్దతు ఇవ్వడానికి ఈ ప్రాజెక్ట్ రూపొందించబడిందని తెలిపారు.

ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి-వత్సవాయి: రైతులు పంటలకు మోతాదుకు మించి ఎరువులు తగ్గించి యూరియాను, నానో డీఐపీని ఉపయోగించుకోవాలని జగ్గయ్యపేట వ్యవసాయ సహాయ



సంచాలకులు భవాని అన్నారు. బుధవారం మండలంలోని దేశ్ పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి, పత్తి పంటల గురించి వివరించారు. వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ పురుగు మందుల పిచికారి విషయంలో జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లంనారాయణ ప్రసాద్, పశువైద్యాధికారి శీనునాయక్ పాల్గొన్నారు.

మాదిగలపై కక్ష సాధింపు మానుకోవాలి

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.మోహన్‌రావు గత సంవత్సర కాలం నుండి రెడ్డిగూడెం గ్రామంలోని మాదిగల్ని, మాదిగ యువకుల్ని వేధించడం, అక్రమ కేసులు బనాయించడమే లక్ష్యంగా పనిచేస్తూ మాదిగలను సంఘ విద్రోహ శక్తులుగా చిత్రీకరిస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఎంఆర్పీఎస్ మైలవరం నియోజకవర్గ ఇంచార్జీ ఇంకొల్లు జమలయ్య ఆరోపించారు. ఇటీవల వినాయక చవితి సందర్భంగా జరుగుతున్న ఊరేగింపులో జరిగిన స్వల్ప సంఘటనను ఉద్రిక్తంగా మారేలా వ్యవహరించి మాదిగ యువకులను లక్ష్యంగా చేసుకుని లాఠీఛార్జి చేశారన్నారు. ఇప్పటికైనా మాదిగలపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని అన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-గంపలగూడెం: ఈనెల 14వ తేదీ రాత్రి తోటమూలలో ఉన్న టిడిపి నాయకులు ఇనుగంటి రాంబాబు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలని టిడిపి నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, రేగళ్ల వీరారెడ్డి డిమాండ్ చేశారు. రాయలసీమ సంస్కృతి ఇక్కడ చెల్లదని చెప్పారు. ధ్వంసానికి పాల్పడ్డ వ్యక్తులతో పాటు, విధ్వంసాన్ని ప్రోత్సహించిన వ్యక్తులను కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

దోమల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట గ్రామపంచాయతీలో అన్ని వార్డులలో ప్రజా ఆరోగ్యమే ధ్యేయంగా బుధవారం దోమలను నిర్మూలించేందుకు బ్లీచింగ్ చల్లించే కార్యక్రమం సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సాదుపాటి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎపి స్టేట్ జిఎస్‌టీ స్పెషల్ కమిషనర్ సౌమ్య నూతలపాటి అన్నారు. లబ్బీపేటలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి అన్ని రంగాలలో నైపుణ్యత సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. పుస్తక విజ్ఞానంతో పాటుగా అన్ని అంశాలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.సుబ్రమణ్య కుమార్ మాట్లాడుతూ సిద్ధార్థ అకాడమీ ప్రారంభించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విశ్వకర్మ జయంతి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా వైసిపి అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసిపి పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించారు. వైసిపి నాయకులు విశ్వకర్మ భగవాన్‌కు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేదారి ప్రసాద్, అండలూరి లత, సున్నపు వీరభద్రచారి పాల్గొన్నారు.

నందిగామ: నందిగామలో విశ్వకర్మ జయంతిని బుధవారం నిర్వహించారు. ప్రజలకు అన్నదానం చేశారు. అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణం వద్ద జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు.

తనైరా 'మియారా' కలెక్షన్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: టాటా సంస్థకు చెందిన మహిళల ఎత్నిక్ వస్త్రాల బ్రాండ్ తనైరా తమ పండుగ కలెక్షన్ 'మియారా' పేరిట విడుదల చేసిందని షోరూమ్ ఇంచార్జి రాజశేఖర్ తెలిపారు. ఎంజి రోడ్డులోని షోరూమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. మహిళల కోసం చేతితో తయారు చేసిన ఈ శ్రేణి, సమకాలీన డిజైన్లను సాంప్రదాయ పనితనంతో మిళితం చేస్తుందన్నారు. విభిన్నంగా నిలిపే వైవిధ్యమైన డిజైన్ భాషను తెస్తుందని, విభిన్న నేత సంప్రదాయాలలో పట్టు, కాటన్లను కలిగి ఉన్న మియారా, వ్యక్తిగత ఆనందంగా లేదా ప్రతిష్టాత్మకమైన బహుమతిగా ఎంచుకున్నప్పటికీ, ప్రతి వేడుక క్షణాన్ని ఉన్నతీకరించడానికి రూపొందించబడిందని అన్నారు.

మేక్‌మైట్రిప్ జొమాటాతో భాగస్వామ్యం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీ, మేక్‌మైట్రిప్, ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటోతో చేతులు కలిపి, రైలు ప్రయాణీకులకు వారి సీట్లకు నేరుగా భోజనాన్ని డెలివరీ చేసే సౌలభ్యాన్ని అందించిందని సంస్థ ఇంచార్జి ఐ.ప్రసాదరావు తెలిపారు. నగరంలోని మేక్ మై ట్రిప్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. మేక్‌మైట్రిప్ యాప్ లో రైలు టిక్కెట్లను బుక్ చేసుకునే ప్రయాణికులు 130 పైగా స్టేషన్లలో జొమాటోలో జాబితా చేయబడిన 40 వేలకు పైగా రెస్టారెంట్ భాగస్వాముల నుండి ఆహారాన్ని ఆర్డర్ చేయవచ్చున్నారు. అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం, క్విక్ స్నాక్స్ వంటి వాటిని అందిస్తామన్నారు. 'లైవ్ ట్రైన్ స్టేటస్' సాధనాన్ని ఉపయోగించడం ద్వారా, ప్రయాణికులను అత్యంత అనుకూలమైన సమయంలో ఆర్డర్లు ఇవ్వడాన్ని ప్రోత్సహించడానికి ఈ ప్లాట్‌ఫామ్‌కు వీలు కల్పిస్తుందని తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-మైలవరం

పేకాట శిబిరంపై దాడి చేసి బుధవారం నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చంద్రుగూడెం శివారు మామిడి తోటలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేశామన్నారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేసి వారి నుండి 16, 500 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి-మైలవరం

మైలవరం మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన అజ్మీరా రమేష్‌నాయక్ అనే యువకుడిపై మైలవరం పోలీసులు పోక్సో కేసును బుధవారం నమోదు చేశారు. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం... మైలవరం మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(17)ను అదే గ్రామానికి చెందిన అజ్మీరా రమేష్‌నాయక్ గత కొంతకాలంగా ప్రేమ పేరుతో లోబరుచుకున్నాడు. అనంతరం ఆమెపై బలాత్కారం చేశాడు. ఈ క్రమంలో రమేష్‌నాయక్ వేధింపులు తాళలేక బాలిక ఈ నెల 9వ తేదీన ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నం చేసింది. చికిత్స అనంతరం కోలుకున్న బాలిక అసలు విషయం కుటుంబ సభ్యులకు తెలపడంతో బాలిక తల్లి మైలవరం పోలీసులకు ఈనెల 15వ తేదీన ఫిర్యాదు చేసింది. దీంతో రమేష్‌నాయక్‌ను అదుపులోకి తీసుకొని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచుగా రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

అమ్రితసాయిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు .విజయవాడ ఆంధ్ర హాస్పిటల్స్, దుహితా డెంటల్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె. రామ మోహన రావు తెలిపారు. ఈవైద్యశిబిరంలో గుండెకు సంబంధించిన పరీక్షలు చేసి తగు సలహాలు సూచనలతో పాటు మందులను అందజేశారు . కళాశాల సిబ్బంది, విద్యార్థులకు కిడ్నీ, దంత సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ మందులను సిఫారసు చేసారు. ప్రతి ఒక్కరికి బి.పి, షుగరు, 2డి ఎకో, ఇ.సి.జి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ కరస్పాండెంట్ కె. రామ మోహన రావు మాట్లాడుతూ ఇటువంటి వైద్య సేవా కార్యక్రమాలను కళాశాల సిబ్బందితో పాటు విద్యార్థుల కోసం అమ్రిత సాయి ఎల్లప్పుడూ నిర్వహిస్తూ ఉంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్



యమ్. శశిధర్ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలను కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో మొత్తం 500 మందికి పైగా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో కళాశాల ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ బి. సాయిరామకృష్ణ, పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు మండలం లక్ష్మీపురంలో చైన్ స్నాచింగ్ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కాకర్ల కు చెందిన మహిళా ఆటోలో తిరువూరు వస్తుండగా ఆటో లక్ష్మీపురంలో ఆగింది. దీనితో అదే ఆటోలో ఉన్న దుండగులు ఆ మహిళా మెడలో బంగారు గొలుసును లాక్కొని పరాయ్యారు. బాధితురాలు పోలీసుల కు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్య నారాయణ తెలిపారు. సోమవారం తిరువూరు బైపాస్ రోడ్డులో కారు అద్దాలు పగలగొట్టి డాష్ బోర్డులో ఉన్న రెండు లక్ష నగదు చోరీ మరవకముందే లక్ష్మీపురంలో చైన్ స్నాచింగ్ సంఘటనతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



పమిడిముక్కల మండలంలో ట్రైసైకిల్ అందిస్తున్న దృశ్యం

ట్రైసైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. బుధవారం పమిడి ముక్కల మండలంలోని కపిలేశ్వరపురం గ్రామంలో కాసుల ఓంకారంకు బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్ అందజేశారు. అలాగే మండలంలోని పట్టేలంక, మంత్రివాడ, మామిళ్ళపల్లి, లంకపల్లి అయినంపూడి, పెనుముచ్చు గ్రామాల్లో పర్యటించి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు లింగమనేని బాబురావు, కొల్లిపర బాబి, బాబురావు, కత్తులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలోని ప్రత్యేక అవసరాలు గల వారికి రూ. 12.60 లక్షల విలువ గల బ్యాటరీతో నడిచే 23 ట్రై సైకిళ్లను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు బుధవారం తన కార్యాలయంలో అంద జేశారు. బాపులపాడు మండలంలో ఇద్దరికీ, విజయవాడ రూరల్ మండలంలో నలుగురికి, గన్నవరం మండలంలో 13 మందికి, ఉంగుటూరు మండలంలో నలుగురికి మొత్తం 23 మందికి ఒక్కొక్కటి రూ. 60 వేల విలువ చేసే ట్రై సైకిళ్ళను అందజేశారు.



19వ వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ కమిషనర్

తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - గుడివాడ : తాగునీటి సమస్యల నివారణ కొరకు నూతన పైప్లైన్ అంచనాలను తయారు చేసి వార్డుల్లో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం గుడివాడ పురపాలక సంఘంలో ఫీల్డ్ విజిట్లో భాగంగా 19 వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా 19వ వార్డుకి సంబంధించిన పిజిఆర్ఎస్ ఫిర్యాదుదారులతో తాగునీరు, పారిశుధ్య సమస్యలను గురించి చర్చించారు. నీటి సరఫరా సమయంలో పంతులు గారి షెడ్ రోడ్, నీలం బెంజమిన్ వీధులను సందర్శించి సమస్యలపై దృష్టి సారించారు.

మండల స్థాయి ఆటల పోటీలు

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం గూడూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గొరిపర్తి విజయకుమారి, మండల స్థాయి స్కూల్ గేమ్స్ మండల ఇంచార్జ్ పి డి చిలుకోటి రాజేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ గేమ్స్లో మండలం నుంచి వచ్చినటువంటి విద్యార్థులు కబడ్డీ,చెస్, హాకీ వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ మొదలుగా ఆటల్లో తమ ప్రావీణ్యాన్ని కనబరిచారు. మండలంలోని పిడిలు శాస్త్రి, అశోక్, శ్రీనివాస్, ముకుంద్ పాల్గొన్నారు.

రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : రైల్వే స్టేషన్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులు వయసు 45 ఏళ్లు దాటితే తొలగించాలని వచ్చిన ఉత్తర్వులపై కార్మికుల పక్షాన పోరాడి వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి వెంకట లక్ష్మీ నరసింహులు పేర్కొన్నారు. బుధవారం బుట్టాయిపేట మహాత్మ జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో రైల్వే కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ మచిలీపట్నం రైల్వే స్టేషన్లో 258 మంది ఒప్పంద కార్మికులుగా పనిచేస్తుండగా, కొత్తగా వచ్చిన వయోపరిమితి జీవో ప్రకారం 25 మంది ఉద్యోగం కోల్పోయారన్నారు. వారందరి పక్షాన మచిలీపట్నం రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ వినయ్ కుమార్తో కలిసి చర్చించిన మీదట వయసు దాటిన వాళ్లను తొలగించిన మాట నిజమేనని,



వారికి ప్రత్యామ్నాయ మార్గాల్లో ఉపాధి చూపిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగాల నుంచి తొలగించిన వారితో సంతకాలు సేకరించి న్యాయస్థానాల ద్వారా తొలగింపు జీవోలను రద్దు చేసే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. మచిలీపట్నం మండల సిఐటియు కన్వీనర్ చిరువోలు జయరావు స్థానిక కార్మికుల పక్షాన అండగా నిలిచారు.

కైలే హయాంలోనే అభివృద్ధి : వైసిపి

ప్రజాశక్తి-పామర్రు : నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి అంతా గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కైలే తీసుకున్న నిర్ణయాలే కారణమని వైసీపీ నేతలు అన్నారు. స్థానిక వైసిపి కార్యాల యంలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబా టులో ఉంటూ వారి పక్షాన గొంతెత్తే ఏకైక వ్యక్తి మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రస్తుత శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా ఇసుక మట్టితో అక్రమార్జనకు తెర తీశార న్నారు. జనసేన నరేష్ తన పార్టీ తరపున మాట్లాడడం



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

మానేసి ఎమ్మెల్యే వర్లకు భజన చేస్తున్నారని అన్నారు. మండల పరిషత్ అధ్యక్షుడు దాసరి అశోక్ కుమార్, మండల వైసిపి అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి పెయ్యల రాజు, పంచాయతీ ఉప సర్పంచ్ బాల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మభ్యపెట్టే మాటలు పేర్ని నాని మానుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీ పట్నంలోని శ్రీరంగనాయక స్వామి దేవస్థానం భూముల దోపిడీ విషయంలో మాజీ మంత్రి పేర్ని నాని మాటలతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని కూటమి నేతలు ఆరోపించారు. బుధవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో కూటమి నేతలు దిలీప్ కుమార్, కుంచే దుర్గా ప్రసాద్, మాదివాడ రాము మాట్లాడుతూ రంగనాయక స్వామి భూముల దోపిడీ గురించి మేం ప్రశ్నిస్తే పేర్ని నాని సంబంధం లేని విషయాలు మాటలు మాట్లాడి అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని విమర్శించారు. బుకాయింపు మాటలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. పేర్ని నాని తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీ రంగనాయక స్వామి ఆలయ భూములను వేలం పాట



ద్వారా అనుయాయులకు కట్టబెట్టి తర్వాత కుటుంబ సభ్యుల పేర్ల మీదకు ఆ భూములు ఎలా వచ్చాయని మేం ప్రశ్నిస్తే దానికి సమాధానం చెప్పకుండా మంత్రి కొల్లు రవీంద్ర మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తే సరిపో తుందా అని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే రంగనాయక స్వామి ఆలయ భూముల్లో ఉన్న హైటెన్షన్ విద్యుత్ వైర్లను ఎవరు, ఏ విధంగా తొలగించారని ప్రశ్నించారు. పక్కా ప్రణాళికతో దేవుడి భూములను పేర్ని నాని దోచుకుంటే నిజాన్ని కప్పి పెట్టే ప్రయత్నం చేయడం గర్హనీయమన్నారు. కూటమి నేతలు పీవీ ఫణి కుమార్, బురకా బాలాజీ, ఆసిఫ్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర సాధనలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర కీలకం

- కెయు ఉపకులపతి ఆచార్య కె. రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : స్వర్ణాంధ్ర సాధనలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్ఫూర్తి దాయకమైన పాత్ర పోషించాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. బుధవారం సెనేట్ హాల్ లో విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో "స్వర్ణాంధ్ర" కార్యక్రమం లో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ఎన్ఎస్ఎస్ యూనిట్లు గ్రామాల్లో చేపట్టవలసిన సేవా కార్యక్రమాలపై విస్తృత చర్చ జరిగింది. గ్రామీణాభివృద్ధి కోసం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల స్ఫూర్తిదాయకమైన పాత్రను వివరించి, సమాజానికి ఉపయోగపడే విధంగా కింది సేవలు చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కు చెట్ల నాటడం, ప్లాస్టిక్ రహిత గ్రామాల గా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం. శ్రావణి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.సల్మా డా. రవి,డా. శివ శేషారెడ్డి, పిడి గోపి పాల్గొన్నారు .

28న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు వర్ధంతి సందర్భంగా ఈనెల 28వ తేదీన అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో విజయవాడ పెద్దేశ్వర హెల్త్ కేర్ సెంటర్ ఆసుపత్రి వారిచే ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ శిబిరంలో గుండె, కిడ్నీ, ,ఊపిరితిత్తులు, ఇ ఎన్ టి, దంత, ఎముకల సంబంధిత సమస్యలకు సంబంధించి ఉచితంగా పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు ఇస్తారని వివరించారు. ఈ అవకాశాన్నిప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దసరా సెలవుల్లో మార్పు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వం పాఠశాలలకు ప్రకటించిన దసరా సెలవులు మార్పు చేయాలని యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం డి షౌకత్ హుస్సేన్, బి కనకారావులు ప్రభుత్వాన్ని ప్రకటనలో కోరారు. దసరా పండుగ ఈ నెల 22 నుండి ప్రారంభమవుతుందని, కొంతమంది ఉపాధ్యాయ కుటుంబాలు నవరాత్రులు చేపడతారని కానీ విద్యా కేలండర్ ప్రకారం ఈ నెల 24 నుండి దసరా సెలవు లు ఇచ్చారన్నారు. 22 నుండి దసరా సెలవులు ఇవ్వాలని కోరారు.

కొనసాగుతున్న పోషణ మాసోత్సవాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : పిల్లలను అంగన్వాడీలకు క్రమం తప్పకుండా పంపాలని, వాటిల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి సూచించారు. మొవ్వ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నారాయణ రావునగర్ మోడల్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం 8వ జాతీయ పోషక మాసోత్సవాల సందర్భంగా మహిళలకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతనంలో పిల్లలను అంగన్వాడికి పంపటం ద్వారా వారిలో విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి, చల్లపల్లి ఈవో పీవీ మాదేంద్రరావు, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు తల్లులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-పమిడిముక్కల : స్థూలకాయత్వం రాకుండా విద్యార్థులు మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని టీచర్ ప్రేమలత అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని ముల్లపూడి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ప్రజాశక్తి-ఉంగుటూరు : ఆరోగ్యానికి ఔషధం ఆహారమని దానిని క్రమ పద్ధతిలో తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలుగుతామని డాక్టర్ శిరీష అన్నారు. గన్నవరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొనసాగు తున్న రాష్ట్రీయ పోషణ మాసోత్సవం కార్యక్రమం మండలంలోని తరిగొప్పల గ్రామంలో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శిరీష మాట్లాడుతూ తీసుకునే ఆహారంలో రాగులు, సజ్జలు, జొన్నలు, వరిగలు, కొర్రలు లాంటి చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఆయిల్, షుగర్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు, అలాగే అనునిత్యం వ్యాయామం, యోగా లాంటివి ఆరోగ్య సంరక్షణ కు దోహద పడతాయని సూచించారు. గ్రామ సర్పంచ్ యాంద్రపు అనిత, ఈవోపీఆర్డి దిలీఫ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి గంగాదరరావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ దుర్గాదేవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారి

పెదముద్దాలిలో కోతులతో జనం బెంబేలు

ప్రజాశక్తి-పామర్రు : గ్రామాల్లో కోతులు బెడద ఒక తీవ్రమైన సమస్యగా మారుతోంది. ముఖ్యంగా వ్యవసాయం ఉన్న గ్రామాలలో ఇది పంటలకు నష్టం కలిగించడం, జనజీవనాన్ని ప్రభావితం చేయడం, పిల్లలకు, పెద్దలకు భయాందోళనలు కలిగించడం వంటివి జరుగుతున్నాయి. మండల పరిధి పెదమద్దాలి గ్రామంలో ఈ రకమైన కోతులు బెడదతో ప్రజలు



బెంబేలెత్తిపోతున్నారు. ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్య దాటి వందల్లోకి చేరాయి. గుంపులు గుంపులుగా సంచరిస్తూ గ్రామంలో ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయి. ఇంటి పరిసర ప్రాంతాలలో ఉన్న జామ, బొప్పాయి వంటి పండ్ల చెట్లను, కొబ్బరి చెట్ల కాయలను, బీర,పొట్ల వంటి కూరగాయ మొక్కలను పిందలతో సహా తినడం మిగిలిన వాటిని తుంచి వేయడం చేస్తున్నాయి. కోతులు తమ ఇంటి ఆవరణలో ఉన్న వస్తువులను ఎత్తుకుపోయివాటి ఇష్టం వచ్చిన చోట పడవేస్తున్నాయి. ఒక్కొక్కసారి ఇండ్లలోకి చొరబడి ఇళ్లలో వారిని భయభ్రాంతులకు గురిచేసి అన్నం, కూర, పాలు వంటి వాటిని తిని వంటపాత్రలను తీసుకుపోతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో కోతుల దాడుల్లో గాయపడిన వారు అనేకమంది ఉన్నారు.వీటి నివారణకు సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ట్రయంప్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగరంలోని వెటర్నరీ కాలనీలో ట్రయంప్ నూతన షోరూమ్‌ను వరుణ్ గ్రూప్ చైర్మన్ వి.ప్రభు కిషోర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూ వీలర్‌లో అగ్రగామిగా ఉన్న ట్రయంప్ షోరూం విజయవాడ నగరంలో ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రో బైకింగ్ స్టేట్ హెడ్ హరీష్ మాట్లాడుతూ విజయవాడలో ప్రారంభించిన తొలి రోజునే 11 వాహనాలను డెలివరీ చేసినట్లు తెలిపారు. నాలుగు మోడల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. టూ వీలర్ ప్రారంభ ధర రూ.1.99 వేలుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్ జనరల్ మేనేజర్ సురేష్‌కుమార్, ప్రో బైకింగ్ సిఈవో శ్రీనివాస్, బజాజ్ సేల్స్ జెనరల్ మేనేజర్ పద్మజ పలువురు నగర ప్రముకులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక రెస్నెన్స్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు బుధవారం పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరం సర్కిల్ సీఐ దాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి పౌరులుగా మారేందుకు క్రమశిక్షణ, సత్ ప్రవర్తన ఎంతో అవసరమన్నారు. చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.

మల్లేల పిఎసిఎస్ చైర్మన్‌గా గడిపర్తి

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని మల్లేల వ్యవసాయ సహాయ సహకార సంఘం చైర్మన్‌గా టీడీపీ సీనియర్ నాయకులు గడ్డిపర్తి హనుమంతరావు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సమక్షంలో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహ కార సంఘాలు సమాజంలోని రైతుల ఆర్థికాభి వద్ధికి, సౌకర్యాల విస్తరణకు కేంద్రబిందువుగా ఉండాలన్నారు. కొత్త చైర్మన్ హనుమంతరావు రైతుల సమస్యలను అర్థం చేసుకుని, పారదర్శకంగా వ్యవహరించాలని, రైతులకు అందుబాటులో ఉండే విధంగా పాలన నడిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు దుబ్బాకు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ గద్దె వెంకటేశ్వరావు, టిడిపి సీనియర్ బొద్దుకోళ్ల ప్రేమరాజు, సొసైటీ కార్యదర్శి మట్టూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కంప్యూటర్ వితరణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయురాలు వి.సునీత తన భర్త పొదిల కుమార్ జ్ఞాపకార్థం రూ.11 వేల విలువ గల కంప్యూటర్ ను బుధవారం వితరణగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సంతోష్ కుమార్, డైట్ లెక్చరర్ డాక్టర్ కే మోహన్ రావు అభినందనలు తెలిపారు.

డిఎల్‌డిఒగా రమణ బాధ్యతలు

ప్రజాశక్తి-తిరువూరు: డివిజనల్ డెవలప్మెంట్ అధికారిణి (డీఎల్‌డిఓ)గా ఎ.వి.రమణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చల్లపల్లి ఎంపిడిఓగా పని చేస్తున్న ఆమె ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. తిరువూరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడిన ఈ నాలుగేళ్లలో ఆర్డీఓ, డీఎల్‌పీఓ మినహా ఆ స్థాయి అధికారులను ప్రభుత్వం నియమించడం ఇప్పుడే ప్రారంభించింది. ఎన్‌ఆర్‌ఈజీఎస్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్(ఎపిడి)గా పార్థసారథి కూడా బాధ్యతలు స్వీకరించారు.



సమానత, సాధికారిత సాధనకు ఐక్య ఉద్యమాలు

ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా మహాసభలో వక్తలు



మహాసభలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

ప్రజాశక్తి-విజయవాడ: సమానత, సాధికారిత సాధనకు మహిళలందరూ ఐక్యమై పోరాడాల్సిన కర్తవ్యం నేడు మరింత పెరిగిందని పలువురు నాయకులు పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా 21వ మహాసభలు సంపర తులశమ్మ, గుళ్లపల్లి జ్యోత్స్న వేదిక (బాలోత్సవ్ భవన్)లో బుధవారం ప్రారంభమయ్యాయి. ముందుగా ఐద్వా జెండాను ఐద్వా నాయకులు ఎస్.కుమారి ఆవిష్కరించగా, నాయకులు జి ఝాన్సీ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు కె.సరోజ అధ్యక్షతన జరిగిన సభనుద్దేశించి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ మాట్లాడుతూ మహిళల సమానత, సాధికారిత హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం తన బాధ్యత నుంచి వైదొలిగే కార్యక్రమంలో భాగంగానే పి-4, మార్గదర్శకులు-బంగారు కుటుంబాలంటూ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. మహిళ సాధికారిత సాధించాలంటే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆ దిశగా ప్రభుత్వం పని చేయాలని డిమాండ్ చేశారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, క్షేత్రస్థాయిలో వాటిని గుర్తించి బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని పక్కన పెట్టి, మనుధర్మశాస్త్రం ప్రకారం పాలన చేయాలని పలు రూపాల్లో తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని, అదే కనుక అమలైతే మహిళలకు సమానత, సాధికారిత ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందారని ప్రచారం జరుగుతున్నా...వారి హక్కులు, సమానతపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, వాటి రక్షణ కోసం ఐద్వా సంఘటితంగా నిలబడాలని కోరారు. మహిళల సమస్యలపై పోరాడే క్రమంలో ఎదురయ్యే ఇబ్బందులకు న్యాయపరమైన సహకారాన్ని ఐలు ఇస్తుందన్నారు. శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ ఆయా రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతున్న గొంతులను అణగదొక్కే విధానాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తుంటే... దానికనుగుణంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా హక్కులను హరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఆఫీస్ బేరర్ డి.శ్రీనివాసకుమారి, జిల్లా కార్యదర్శి కె శ్రీదేవి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, ఐద్వా విజయవాడ సెంట్రల్ సిటీ కార్యదర్శి జి ఝాన్సీ, జిల్లా ఆఫీస్ బేరర్ జి.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పోటీల్లో 'శారద' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: గాంధీనగర్ లోని శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనబరచి పతకాలు సాధించారని శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామ నారాయణ తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాంశాలలో పతకాలు సాధించిన విద్యార్థులకు బుధవారం అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా కుందా రామ నారాయణ మాట్లాడుతూ ఈ నెల 4 నుండి 7 వ తేదీ వరకు బీహార్ రాజధాని పాట్నా లో జరిగిన 9వ లేజర్ రన్ నేషనల్ ఛాంపియన్షిప్ నందు తమ విద్యార్థి షేక్ అలియా ద్వితీయ స్థానం సాధించిందని అన్నారు. అలాగే 8 వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల మోడర్న్ పెంతాట్ లాన్ లేజర్ రన్ ఛాంపియన్ షిప్ నందు రెండవ స్థానం సాధించిందని అన్నారు. ఈ టోర్నమెంట్ పల్నాడు జిల్లాలో జరిగిందని అన్నారు. మరో విద్యార్థి డి.కార్తీక్ రోషన్ తిరుపతి జిల్లా నాయుడుపేట స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మోడర్న్ పెంటతలాన్ లేజర్ రన్ ఛాంపియన్ నందు మూడవ స్థానం సాధించిందని అన్నారు. మరో విద్యార్థి నాథన్‌శ్రీ మూడవ స్థానం సాధించిందని అన్నారు. జాతీయ స్థాయి పోటీలలో, రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మూర్తి పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన బస్సు

ప్రజాశక్తి-మైలవరం: రహదారిపై పడిన గుంతలను తప్పించబోయి ఆర్టీసీ బస్సు అదుపు తప్పడంతో పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. నూజివీడు నుండి 40 మంది ప్రయాణికులతో పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు మైలవరం వస్తుంది. ఈ నేపథ్యంలో చంద్రాల గ్రామం దాటిన తర్వాత రహదారిపై ఏర్పడిన గుంతలను తప్పించే క్రమంలో అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకు వెళ్లి ఆగిపోయింది. బస్సు ఆగిపోవడంతో ప్రయాణికులు అందరూ సురక్షితంగా బయటపడ్డారు. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిపై ఏర్పడిన గోతులను వెంటనే పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.





వసంతను కలిసిన మంత్రి సవిత

ప్రజాశక్తి-నందిగామ: మాజీ హోం శాఖ మంత్రి వసంత నాగేశ్వరరావును బుధవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సంజీవరెడ్డి సవిత మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు క్యాబినేట్‌లో తన తండ్రి మాజీ మంత్రి యస్ రామచంద్రారెడ్డి, వసంత నాగేశ్వరరావు మంత్రులుగా పనిచేసిన సందర్భాన్ని గుర్తు చేశారు.

కామినేనిలో మోకీలు మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: నగరంలోని కామినేని హాస్పిటల్‌లో అత్యంత సంక్లిష్టమైన మోకీలు మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. 110 కేజీల బరువున్న 65 ఏళ్ల మహిళకు మోకీలు మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించిన ఆర్థోపెడిక్, ట్రామా అండ్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ షణ్ముఖ్ సరికొత్త రికార్డు సృష్టించారు. బుధవారం ఆసుపత్రిలో ఏర్పాట్లు చేసిన సమావేశంలో కామినేని మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్‌ఆర్‌ఎస్ వర్ధన్ మాట్లాడుతూ కామినేని హాస్పిటల్స్‌లో అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉండటంతో చికిత్స అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. అత్యంత అనుభజ్ఞులైన వైద్య నిపుణులు, అత్యాధునిక వైద్య సంపత్తితో అంతర్జాతీయ స్థాయి వైద్య చికిత్సలను అందిస్తున్నామని వెల్లడించారు. డాక్టర్ షణ్ముఖ్ తూమాటి మాట్లాడుతూ మోకాలి నొప్పితో నడవలేని స్థితిలో ఉన్న 65 ఏళ్ల మహిళకు నీ రీప్లేస్మెంట్ సర్జరీ నిర్వహించామన్నారు.. పేషెంటుకు బ్రెయిన్‌లో చిన్న క్లాట్ కూడా ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో మోకీలు మార్పిడి శస్త్రచికిత్స చేయడం కుదరకపోవచ్చని, అయితే హాస్పిటల్లోని వివిధ విభాగాల వైద్యుల సహకారంతో, బహుళ వైద్య సేవలను అందుబాటులో ఉంచుకుని అత్యంత క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో కామినేని క్లస్టర్ హెడ్ పి.సునీల్ కుమార్, మార్కెటింగ్ హెడ్ రమణారావు పాల్గొన్నారు.



వివరాలు తెలియజేస్తున్న వైద్యులు